# జేఎన్టీయూతో పోలీస్ అకాడమీ ఒప్పందం

## సైబర్ ఇన్వెస్టిగేషన్ కోర్సుల్లో శిక్షణకు అంగీకారం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సైబర్ ఇన్వెస్టిగేషన్, సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో శిక్షణపై జేఎన్టీయూ, తెలంగాణ పోలీస్ అకాడమీ ప్రాథమిక అవగాహనకు వచ్చాయి. ఈ మేరకు మంగళవారం ఇరు సంస్థల ఉన్నతాధికారులు లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్ఓఐ)పై సంతకాలు చేశారు. డిజిటల్ ఫోరెన్సిక్, సైబర్ దాడుల నివారణ, మాల్వేర్ విశ్లేషణ వంటి అంశాల్లో రెండు సంస్థలు వర్క్‌షాప్‌లు, అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నాయి. జేఎన్టీయూలో నిర్వహించిన కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్, అకడమిక్ వింగ్ ఎస్పీ కవిత, జేఎన్టీయూ వీసీ కిషన్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కాగా, జేఎన్టీయూ అనుబంధ కళాశాలల్లో మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య అందించడం కోసం సింగరేణి నిధులు సమకూర్చేందుకు ముందుకొచ్చింది.

జేఎన్‌టీయూలో జరిగిన కార్యక్రమంలో లెటర్ ఆఫ్ ఇన్‌టెంట్‌ను అందుకున్న జేఎన్‌టీయూ ఉప కులపతి టి. కిషన్ కుమార్ రెడ్డి, పోలీస్ అధికారిణి అభిలా షా బిష్ట్ ఐపీఎస్ - బాలానగర్



# ఎలక్ట్రికల్ వాహనాలపై మరిన్ని పరిశోధనలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఎలక్ట్రికల్ వాహనాలకు సంబంధించి మరిన్ని పరిశోధనలకు కృషి జరగాల్సిన అవసరం ఉందని జేఎన్టీయూ ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం జేఎన్టీయూ కళాశాల ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో 'ఏ సిస్టమ్స్ అప్రోచ్ టు ఎలక్ట్రికల్ వెహికిల్ ఎడ్యుకేషన్' అంశంపై 3రోజుల కార్యశాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇటీవల ఈ వాహనాలకు డిమాండ్ పెరిగిందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రఘురాం, ఈఈఈ అధినేత డాక్టర్ ఫణిశ్రీ, డాక్టర్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కార్యశాలలో ప్రిన్సిపల్ నరసింహారెడ్డి తదితరులు



# పోలీసుల సైబర్ నైపుణ్యానికి అండగా జేఎన్టీయూ సాంకేతిక

## పోలీస్ అకాడమీతో వర్సిటీ కీలక ఒప్పందం.. అధికారులకు సైబర్ భద్రతపై శిక్షణ

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : పెరిగిపోతున్న సైబర్ నేరాల దర్యాప్తులో పోలీసుల సామర్థ్యాన్ని పెంచేందుకు, వారి నైపుణ్యాలకు సాంకేతికతను జోడించేందుకు జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూహెచ్) ముందుకు వచ్చింది. ఈ దిశగా రాజా బహదూర్ వెంకట రామారెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ (ఆర్బీవీఆర్ఆర్టీపీఏ), జేఎన్టీయూ మధ్య కీలక అవగాహన కుదిరింది. ఇందుకు సంబంధించిన ఉద్దేశ్య పత్రాన్ని (ఎల్ఓఐ) మంగళవారం జేఎన్టీయూ ప్రాంగణంలో ఇరు సంస్థల ఉన్నతాధికారులు మార్పిడి చేసుకున్నారు.ఈ ఒప్పందంలో భాగంగా రాష్ట్ర పోలీసు అధికారులకు (ఎస్పీలు) సైబర్ భద్రత, సైబర్ నేరాల దర్యాప్తు వంటి అంశాలపై జేఎన్టీయూ ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులను అందించనుంది. ఇందుకోసం వర్సిటీలోని సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోనున్నారు. పోలీసు విభాగానికి చెందిన డేటాను సంయుక్తంగా అధ్యయనం చేయడం, విశ్లేషించడం ద్వారా నేరాల సరళిని అంచనా వేసే అవకాశాలను కూడా ఈ ఒప్పందం పరిశీలిస్తుంది.పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిష్త్, జేఎన్టీయూ ఉపకులపతి డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి ఈ పత్రాలను మార్పిడి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం యొక్క బలమైన కన్సల్టెన్సీ కార్యకలాపాలను హైలైట్ చేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు వర్సిటీ విద్యా కార్యకలాపాలను పోలీస్ అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ జి. కవిత, జేఎన్టీయూ రెక్టార్ డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి, సీఓఈ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఆర్. శ్రీదేవి, డీఏపీ డైరెక్టర్ డాక్టర్ వి. కామాక్షి ప్రసాద్, ఎస్ఐ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

మనం https://www.manamepaper.com/clip/126814
Hyderabad (3-9-2025)

